క్లుప్తంగా

సమయపాలన తప్పనిసరి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో కృష్ణమూర్తి

ముంచంగిపుట్టు: బుంగాపుట్టు, లక్ష్మీపురం, సుత్తిగూడ, గర్రం, వనుగుమ్మ, అసరాడా గ్రామాల్లో పాఠశాలలను ఎంఈవో కృష్ణమూర్తి బుధవారం సందర్శించారు. నాడు–నేడు పనులు, జగనన్న విద్య కానుక పంపిణీపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి రావాలని,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన ర్యాలీ

ముంచంగిపుట్టు:మండల కేంద్రంలో బుధవారం మండల స్థాయి అధికారులు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలపై వివరించి, అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ సుభాష్‌చంద్ర, సీడీపీవో వరహాలమ్మ, వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసబాబు, వైద్యులు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బోరుబావి నిర్మాణ పనులు ప్రారంభం

జి.మాడుగుల: మండలంలోని సంతబయలు గ్రామంలో బోరుబావి నిర్మాణ పనులను ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్ కిముడు రాంబాబు బుధవారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూరీసర్వేతో రైతులకు మేలు

హుకుంపేట: తాడిపుట్టు పంచాయతీ ఉర్రడ గ్రామంలో ఇటీవల జరిగిన భూ రీసర్వే ద్వారా మంజూరైన పట్టాలను లబ్ధిదారులకు సర్పంచ్ సోమెలి సత్యవతి బుధవారం అందజేశారు. నాయకులు లక్ష్మయ్య, వార్డు సభ్యులు రాజారావు, రెవెన్యూ శాఖ సిబ్బంది చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ

చింతపల్లిరూరల్: మండలంలో బెన్నవరంలో పోడు వ్యవసాయం చేసుకునే 64 మంది రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య బుధవారం పంపిణీ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భాషపై పట్టు సాధించాలి



విద్యార్థులకు తెలుగుబాషపై అవగాహన కల్పిస్తున్న తులసీదాస్

ఎటపాక: మాతృభాషను గౌరవిస్తే భవితకు బాటలు వేయవచ్చని పద్యకవితా సుధానిధి బిరుదాంకింతులు రిటైర్డ్ మాష్టారు గాదె తులసీదాస్ అన్నారు. గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాను రచించిన పుస్తకాన్ని ఉపాధ్యాయ సిబ్బందికి అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చింతపల్లిరూరల్: ఇటీవల అన్నవరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన చిన్నారి నిత్య కుటుంబాన్ని బుధవారం ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ చిన్నాబ్బాయి, కార్యదర్శి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

రాజవొమ్మంగి: దూసరపాములో అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రైనేజీలు, గుంతల్లో ఎంఎల్ ఆయిల్ బాల్స్‌ను సిబ్బంది వేశారు. ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సర్పంచ్ శివ, వైద్యాధికారులు ఉషశ్రీ, సుష్మా తదితరులున్నారు.



సేవాలయాలు



ఒకప్పుడు ప్రభుత్వ సేవలు పొందాలంటే రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేది. పింఛన్, కుల, జనన తదితర ధ్రువపత్రాల కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సి ఉండేది. అదంతా గతం. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆ కష్టాలన్నీ తీరాయి. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస ద్వారా సాకారం చేశారు. ప్రజల చెంతకే సేవలు తీసుకొచ్చారు. దీంతో గిరిజనులంతా 'ఇదే కదా అభివృద్ధి' అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సేవలివీ

చింతూరు మండలంలో 18 పంచాయతీలుండగా 13 గ్రామ సచివాలయాలు మంజూరయ్యాయి. వీటిలో ఐదింటి నిర్మాణాలు పూర్తికాగా మిగతావి పురోగతిలో ఉన్నాయి. గ్రామ సచివాలయాల ద్వారా జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ రైతుభరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆసరా, జనన, మరణ, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు తదతర 156 సేవలు అందుతున్నాయి.



కొత్తగా నిర్మించిన కుమ్మూరు గ్రామ సచివాలయం

చింతూరు: గ్రామాల్లో గ్రామ సచివాలయ వ్యవస్థ సామాజిక విప్లవంగా మారింది. సచివాలయాలు, వార్డు వలంటీరు వ్యవస్థ ద్వారా ప్రతి పేదవాడి చెంతకు ప్రభుత్వ పథకాలు నేరుగా చేరుతున్నాయి. ఎలాంటి అవినీతికి తావులేకుండా పేదలకు పథకాలు అందాలనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ సచివాలయాలు, వార్డు వలంటీర్ల వ్యవస్థ అందుబాటులోకి తెచ్చింది. దీని కోసం ప్రతి పంచాయతీలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి వివిధ శాఖలకు సిబ్బందిని నియమించింది. సచివాలయాలు సేవాలయాలుగా మారాయి.

- తుమ్మల గ్రామ సచివాలయ పరిధిలో గంగన్నమెట్ట, తుమ్మల, లచ్చిగూడెం పంచాయతీలుండగా, 9 గ్రామాలున్నాయి. 699 కుటుంబాలకు చెందిన 2,441 మంది జనాభా ఉన్నారు. సచివాలయ సిబ్బందితో పాటు 14 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగేళ్లుగా సచివాలయ పరిధిలో 4,830 మంది లబ్ధిదారులకు రూ 2.57 కోట్ల మేర లబ్ధి చేకూరింది.
- కుమ్మూరు గ్రామ సచివాలయ పరిధిలో ఐదు గ్రామాలుండగా 698 కుటుంబాలకు 2.062 మంది జనాభా వున్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు 14 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగేళ్లగా 2,973 మంది లబ్ధిదారులకు రూ 9.66 కోట్ల మేర లబ్ధి జరిగింది.
- ఏజీకొడేరు గ్రామ సచివాలయ పరిధిలో మూడు గ్రామాలుండగా 917 కుటుంబాలకు చెందిన 2,601 మంది జనాభా వున్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు 17 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగేళ్లగా ఈ గ్రామ సచివాలయ పరిధిలో 5,387 మంది లబ్ధిదారులకు రూ 11.93 కోట్ల మేర లబ్ధి చేకూరింది.
- కల్లేరు గ్రామ సచివాలయ పరిధిలో ఆరు గ్రామాలుండగా 640 కుటుంబాలకు చెందిన 1,910 మంది జనాభా వున్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు 12 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగేళ్లగా ఈ గ్రామ సచివాలయ పరిధిలో 3,405 మంది లబ్ధిదారులకు రూ 8.66 కోట్ల మేర లబ్ధి చేకూరింది.
- ఏడుగురాళ్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలో 18 గ్రామాలుండగా 1,272 కుటుంబాలకు చెందిన 4,445 మంది జనాభా వున్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు 26 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగేళ్లగా ఈ గ్రామ సచివాలయ పరిధిలో 5,813 మంది లబ్ధిదారులకు రూ 16.12 కోట్ల మేర లబ్ధిచేకూరింది.

మండలం : చింతూరు	
మొత్తం పంచాయతీలు	18
మంజూరైన గ్రామ సచివాలయాలు	13
నిర్మాణం పూర్తయిన సచివాలయాలు	5
పురోగతిలో ఉన్నవి	8
ఐదు సచివాలయాల నిర్మాణ ఖర్చు రూ.2 కోట్లు	

ఐదు గ్రామ సచివాలయాల పరిధిలోని	
కుటుంబాలు	4,226
గ్రామాలు	41
కుటుంబాలు	13,459
లబ్ధిదారులు	22,408
చేకూరిన మొత్తం లబ్ధి	రూ.48.94 కోట్లు

సచివాలయ వ్యవస్థ బాగుంది



పదో తరగతి చదువుతున్న నా కూతురి ద్వారా నాకు జగనన్న అమలుచేస్తున్న అమ్మఒడి డబ్బులు వస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ ఎంతో బాగుంది. ఏ సమస్య వచ్చినా వలంటీరు దృష్టికి తీసుకెళితే సచివాలయాల ద్వారా పరిష్కారం అవుతున్నాయి. – కుంజా చిన్నమ్మ, గంగన్నమెట్ట, చింతూరు మండలం

అన్ని సేవలందుతున్నాయి



చింతూరు మండలం గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా మాకు అందుతున్నాయి. నాకు రైతుభరోసా అందుతోంది. గ్రామ వలంటీర్లు సకాలంలో స్పందించి తమ పరిధిలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నారు. మంచి సేవలు అందిస్తున్నారు. – ముచ్చిక సత్యం, మామిళ్లగూడెం, చింతూరు మండలం

సత్వర సేవలు



గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయి. అవినీతికి తావు లేకుండా, దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా పేదలకు చేరుతున్నాయి. ప్రభుత్వం ద్వారా అందించే అన్ని ధ్రువీకరణ పత్రాలు అర్హులకు సకాలంలో అందజేస్తున్నాం. – రవిబాబు, ఎంపీడీవో, చింతూరు



తుమ్మల గ్రామ సచివాలయంలో ధ్రువపత్రం అందజేస్తున్న సిబ్బంది



లబ్ధిదారునికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి



ప్రారంభం కానున్న తుమ్మల గ్రామ సచివాలయం



కుమ్మూరు గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



నిర్మాణ దశలో మోతుగూడెం గ్రామ సచివాలయం

ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలని, దీంతో ప్రశాంత జీవనం సమకూరుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని సీతగుంటలో పెదబయలు హరిహరపుత్ర అయ్యప్ప నూతన పీఠం నిర్మాణ పనులకు ఆయన బుధవారం హాజరయ్యారు. స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో భక్తుల కోసం పీఠం ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించారు. ఈ పనులకు ఎంపీపీ బొండా వరహాలమ్మ, ఎంపీడీవో పూర్ణయ్య, మండల పరిషత్ నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు చేస్తామని, జెడ్పీ నిధుల నుంచి మరో రూ.2 లక్షలు మంజూరు చేస్తామని జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు హామీ ఇచ్చారు. ఆయా నిధులతో భవనం నిర్మాణంతో పాటుగా ప్రహరీ గోడ.మరుగుదొడ్ల నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులకు శాలువ కప్పి సన్మానించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, ఎంపీపీ వరహాలమ్మ, జెడ్పీటీసీ బొంజుబాబు, వైస్ ఎంపీపీ రాజుబాబు, ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ కృష్ణారావు, డీటీ రంగారావు, జీసీసీ మేనేజర్ గాసీ, తదితరులు పాల్గొన్నారు.



పీఠం భవనం పనులకు శంకుస్థాపన చేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

కుల గణనపై శిక్షణ



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి

చింతపల్లిరూరల్: మండలంలో ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న కులగణను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. కార్యదర్శులు, వీఆర్వోలు, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కులగణనపై శిక్షణ తరగతులు నిర్వహించారు. తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ డి.శివకుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో ఆర్థిక భరోసా

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో సంతబయలులో నివాసం ఉంటున్నా పాంగి ఈశ్వర్‌బాబు(31) బుధవారం ఉదయం కడుపునొప్పితో మృతి చెందారు. దీంతో వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా రూ.10వేల నగదును మృతుడి తండ్రి రాముకు వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, సర్పంచ్ నొబిన, ఎంపీటీసీ పార్వతమ్మ, నేతలు, సచివాలయ సిబ్బంది అందజేశారు.



వైఎస్సార్ బీమా సొమ్మును అందజేస్తున్న నేతలు, సచివాలయ సిబ్బంది

రగ్గుల పంపిణీ

రంపచోడవరం: మారేడుమిల్లి, వై.రామవరం, తాళ్లపాలెం, టి.భీమవరం, ఇమ్మివరం, మడిచర్ల, ఇసుకుపట్ల, గుంజుగూడెం, వాడపల్లి, నరసాపురం, కోట, బుల్లోజుపాలెం, ఎర్రంరెడ్డిపాలెం గ్రామాల్లో పేదలకు రగ్గులను రామకృష్ణ మిషన్ (రాజమహేంద్రవరం) ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. విద్యానందజీ, రఘునందజీ, పరవిద్యానందజీ, అర్చన నందజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే జగనన్న ధ్యేయం



గుంటగన్నెలలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ ఈశ్వరి,జెడ్పీటీసీ జానకమ్మ, నేతలు



చింతలవీధిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు



రాపలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు



సీలేరులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

డుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను, ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్నారు. పల్లె నిద్ర చేస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలుచేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. డుంబ్రిగుడ మండలంలోని గుంటగన్నెల పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, ఎంపీటీసీ పద్మ, సర్పంచ్ నాగేశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొద్దు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గణపతి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: లుంగపర్తిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, వైస్ ఎంపీపీ జయవర్ధిణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: రాప గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, మండల వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, సర్పంచ్‌లు సాంబ, దేవుడమ్మ, ఎంపీటీసీలు నాగలక్ష్మి, భీమలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: చింతలవీధిలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరిబాబు, సర్పంచ్‌లు సీతమ్మ, నీలకంఠం, సన్నిబాబు, చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, సన్యాసిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: యూ.చీడిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు

జి.మాడుగుల: పెదలోచలిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: రంపచోడవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, సర్పంచ్ బొజ్జయ్య, వైస్ ఎంపీపీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: చట్లవాడలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ లలిత కుమారి, జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ స్మిత్, సర్పంచ్ ప్రేమ్‌లత తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: విస్సాపురంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ గోసు ప్రశాంత్, సర్పంచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: దాలిపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కె.ఆనందరావు, కన్వీనర్ అప్పారావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు జోగిరెడ్డి, విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, సర్పంచ్ వెంకాయమ్మ పాల్గొన్నారు.

సీలేరు : సీలేరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుమారి, సర్పంచ్ దుర్గో , ఎంపిటిసి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: తుమ్మల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చుడి మురళి, ఎంపీపీ అమల, వైస్ ఎంపీపీలు అర్జున్, సుధాకర్, సర్పంచ్‌లు రామారావు, ప్రసాద్, సుబ్బమ్మ, ఎంపీడీవో రవిబాబు, ఎస్ఐ శ్రీనివాస్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి దేవీప్రియ పాల్గొన్నారు.

గంగవరం: పిడతమామిడిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



లుంగపర్తిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ శెట్టి నీలవేణి, నేతలు



యూ.చీడిపాలెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ రమేష్, నాయకులు



పెదలోచలి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



ఎటపాకలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు, అధికారులు



చింతూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు



పిడతమామిడిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు



రంపచోడవరంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు



మారేడుమిల్లిలో బుక్‌లెట్‌ను పంపిణీ చేస్తున్న పార్టీ కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, నేతలు

సమావేశంలో వెల్లువెత్తిన సమస్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

కొయ్యూరు: మండల కేంద్రంలో ఎంపీపీ బడుగు రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ గృహాల నిర్మాణానికి శాఖ ద్వారా సిమెంట్ సరఫరా చేయాలని తీర్మానించారు. సమావేశంలో పీహెచ్‌సీల్లో వైద్యులు, సిబ్బంది పనితీరు, అధికారుల నిర్లక్ష్య వైఖరితో పాటు పలు గ్రామాల్లో సమస్యలపై పలువురు ప్రజాప్రతినిధులు ప్రస్తావించారు. ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంపీటీసీ అప్పారావు, సర్పంచ్ వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ నూకరాజు, ఎంపీడీవో సీతయ్య, తహసీల్దార్ తిరుమలరావు, వైస్ ఎంపీపీలు నూకాలు, వెంకటరమణ, చింతపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజనులకు రక్ష



వైద్య శిబిరంలో వైద్యులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: పెదలబుడులో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. తహసీల్దార్ వేణుగోపాల్, వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ దాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: అమీనాబాద్‌లో బుధవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరంలో 51 మంది రోగులకు పరీక్షలు చేసి, మందులు అందజేశారు.